నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం 17 డిసెంబర్ 2025
వైఎస్ఆర్ కడప
పేజీలు - 08




# నగరం చలితో గజగజా



## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

## తల్లడిల్లుతున్న ప్రజలు

జిల్లా వ్యాప్తంగా రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. చలి తీవ్రత వల్ల ప్రజలు అల్లాడిపోతున్నారు. వలస తుపానుల వల్ల కురిసిన వర్షాలకు భూగర్భ జలాలు పెరగడం, ఎక్కడ చూసినా కుంటల్లో, చెరువుల, వాగుల్లో నీరు సమృద్ధిగా ఉండడంవల్ల వాతావరణం చల్లంగా మారింది. డిసెంబర్ నెలలోనే ఇంత చలి ఉంటే వచ్చే రెండు నెలల్లో చలి తీవ్రత ఇంకా ఎంత ఉంటుందని వృద్ధులు ఆలోచిస్తున్నారు.

**కడప రూరల్, మేజర్‌న్యూస్:** సాయంత్రం 6 నుండి చలి మొదలై ఉదయం 8 వరకు చలి తీవ్రత కొనసాగుతుంది. పనులపై వెళ్లిన ప్రజలు, దినసరి కూలీలు సూర్యుడు అస్తమించకమునుపే ఇంటి ముఖం పడుతున్నారు. ఎల్‌కేజీ, యూకేజీ చదివే పిల్లలు బడి బస్సు ఎక్కడానికి మారం చేస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతాలలోని గ్రామాల్లో చలి తీవ్రత మరింతగా కనిపిస్తుంది. రాత్రి చలి, ఉదయం పొగ మంచు కప్పేయడంతో వచ్చే, పోయే వాహనాలు లైట్ల వెలుతురులో వెళ్లాల్సిన పరిస్థితి తప్పడం లేదు. పల్లెల్లో వృద్ధులు చలి మంటలు వేసుకొని వెచ్చగా చలి నుండి ఉపశమనం పొందుతున్నారు. ఏంటా బయట మంకీ హాట్, స్వెటర్లు ధరించి సంచరిస్తున్నారు. రాత్రి 9 గంటలు దాటితే గంట, గంటకు ఉష్ణోగ్రతలు పడిపోతూ రాత్రి 10 గంటలకు 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రాత్రి ఒంటి గంట నుండి 18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవుతుంది. టి దుకాణాలు వ్యాపారంతో ఉదయం, సాయంత్రం కళకళ లాడుతుంటే, శీతల పానీయాల దుకాణాలు కొనుగోలుదారులు లేక వెలవెలబోతున్నాయి. చలి తీవ్రత వల్ల శీతల ..మిగతా 2పేజీలో

### పులివెందుల సమగ్ర

# అభివృద్ధే లక్ష్యం

- పులివెందుల సమగ్ర అభివృద్ధే ధ్యేయం
- అధికారులకు దిశానిర్దేశం చేసిన బీటెక్ రవి
- పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం
- ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చే దిశగా, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి స్పష్టం చేశారు. స్థానిక ఆర్ అండ్ బి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వేదికగా మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో ఆయన కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని, ప్రజలకు అందుబాటులో ఉంటూ మౌలిక వసతుల కల్పనపై శ్రద్ధ వహించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ..మిగతా 2పేజీలో

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సమష్టి కృషి చేయాలి

కడప క్రైమ్ మేజర్ న్యూస్: 6లో

### 5జి మొబైల్ ఫోన్లతో సమర్థవంతంగా

# అంగన్వాడీ సేవలు

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:** మహిళా శిశు సంక్షేమ శాఖలో సమర్థవంతంగా సేవలను నిర్వహించేందుకు.. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 5జి మొబైల్ ఫోన్లు ఎంతో ఉపయుక్తం అవుతాయని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ లకు సరఫరా చేసిన శాంసంగ్ 5జి మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న ..మిగతా 2పేజీలో

### సనాతన ధర్మం

# వైపు నడవాలి

## పీఠాధిపతి విరజానందస్వామి



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** సంస్కృతి సంప్రదాయాలు హిందుత్వాన్ని ముందుకు తీసుకు వెళుతుందని సనాతన ధర్మాన్ని పాటించినప్పుడు సమాజం బాగుంటుందని తోట్లపల్లి అచలానంద ఆశ్రమం పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి అన్నారు. మంగళవారం రాత్రి అర్కటవేముల గ్రామంలోని శివాలయం ప్రాంగణంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య వక్తగా విచ్చేసిన పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి ..మిగతా 8పేజీలో

### సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన

# 11 మంది అరెస్ట్

## ఇంచార్జ్ డిఎస్పి రాజేంద్రప్రసాద్



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికలకు ముందు ప్రస్తుత కడప ఎం.ఎల్.ఏ మాధవి రెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియో -ఉపయోగిస్తూ సదరు వీడియోను సోషల్ మీడియాలో అసభ్యంగా పోస్టులు పెట్టడంతో పాటు వాటిని ఫార్వర్డ్ చేస్తూ ఎం.ఎల్.ఏ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించిన కేసులో 11 మందిని అరెస్ట్ చేసినట్లు మంగళవారం కడప ఇంచార్జి డి.ఎస్.పి జి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్ప గారి శ్రీనివాసుల రెడ్డి ఫిర్యాదు మేరకు సెప్టెంబర్ నెల 25వ తేదీన కేసు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో అనేక ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారని వారిలో నెలవల శ్రీనివాస రెడ్డి (44), కర్నూలు. గుర్రంకొండ షేక్ నూర్ బాషా (47), ప్రొద్దుటూరు, ..మిగతా 2పేజీలో

## చింతకొమ్మదిన్నె మండలంలో హిందూ సమ్మేళనం కరపత్రాల విడుదల

**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం మూలంక వద్ద వెలసిన స్థానిక గంగమ్మ ఆలయంలో వైభవంగా హిందూ సమ్మేళనం కరపత్రాల విడుదల కార్యక్రమం జరిగింది. మాతానందగిరి స్వాముల వారు గంగమ్మకు హారతి సమర్పించి, 25-12-2025 గురువారం చింతకొమ్మదిన్నె కొట్లోని శివాలయంలో నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కరపత్రాలను స్వామీజీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ, చింతకొమ్మదిన్నె ప్రాంతంలోని హిందూ బంధువులందరూ హిందూ సమ్మేళనంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు దుగ్గిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, డిసెంబర్ 25వ తేదీ ఉదయం 9:00 గంటలకు ప్రారంభమయ్యే హిందూ సమ్మేళనం మధ్యాహ్నం 12:30 గంటలకు భోజన కార్యక్రమంతో ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చెక్కభజన, కోలాటం, విద్యార్థుల చేత భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా మాతానందగిరి స్వాముల వారు, ప్రత్యేక అతిథిగా వెయ్యినూతలకోన వ్యవస్థాపకులు శ్రీ వెంకటపతి రాయల్ గారు హాజరుకానున్నారు. ముఖ్య వక్తగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం జిల్లా సర్ సంఘచాలక్ శ్రీ కొవ్వూరు రామసుబ్బారెడ్డి గారు, యోగివేమన విశ్వవిద్యాలయం శారీరక విద్య విభాగాధిపతి పాల్గొననున్నారు. అదేవిధంగా కార్యక్రమంలో భాగంగా రామేశ్వరం నుండి తెచ్చిన 22 పవిత్ర బావుల జలాలు మరియు గంగాజలంతో స్వామీజీలు భక్తులను పవిత్రులుగా ఆశీర్వదించనున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు గజ్జల సుబ్బారెడ్డి, విజయ్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, విజయ్ ప్రశాంత్ రెడ్డి, జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుకున్న స్కూలును మరువని పూర్వ విద్యార్థులు



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండల పరిధిలో ఉన్న హై స్కూల్ విద్యార్థులు హై స్కూల్ విద్యార్థులు1982-83 యస్ యస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థులకు అభినందనలు ఎస్‌టియు మండల అధ్యక్షుడు ఎస్ వి సత్యనారాయణ,సామాజిక సేవలో భాగంగా తాము చదువుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని ఆట స్థలం నందు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, సందర్శకులకు కూర్చోవడానికి వీలుగా శాశ్వత సిమెంట్ బెంచీలు వేయిద్దామని అడిగిన వెంటనే స్పందించిన యస్ యస్ సి 1982-83 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నేడు సుమారు 64000 ఖర్చుతో 16 శాశ్విత సిమెంట్ బెంచీలు వేయించడం అభినందించదగ్గ విషయమని ఎస్ టి యు కలసపాడు మండల అధ్యక్షుడు ఎస్.వి సత్యనారాయణ కొనియాడారు. యస్ యస్ సి1982-83 బ్యాచ్ పూర్వ విద్యార్థులైన గోష్టివిజయలక్ష్మి, సముద్రాలమనోహరి, వినాయకంవెంకటలక్ష్మి, కామనూరి సునీత, గంగనపల్లి ఉమాదేవి, బైరెడ్డి వాసుదేవరెడ్డి, గొంగల్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పాల శ్రీనివాసరెడ్డి, కాతా వెంకట సుబ్బారెడ్డి, జక్కా వెంకట సుబ్బారావు, రాచపూడి సుభాషిణి,బొట్టా వెంకటరమణ నాయుడు, భవనాసి సుబ్రహ్మణ్యం, గంగసాని వెంకటరెడ్డి, పోకల బాలకృష్ణారెడ్డి, జంపారపు రత్నాకర్ రావు స్పందించి, 64000 రూపాయల ఖర్చుతో ఈ 16 మంది పూర్వ విద్యార్థులు 16 శాశ్విత సిమెంట్ బెంచీలను కలసపాడు లోని బాయ్స్ మరియు గర్ల్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వద్ద వేయించడం అభినందనీయమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ హెడ్మాస్టర్ ఎన్. వెంకట రమణయ్య మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ హెడ్మాస్టర్ ఎస్.రుద్రమూర్తి యాదవ్ పూర్వ విద్యార్థుల సేవలను కొనియాడి, అభినందనలు తెలియజేశారు. ఎక్కడెక్కడో సుదూర ప్రాంతాలలో ఉన్న పూర్వ విద్యార్థులను సమన్వయం చేసి, మా పాఠశాలలలోని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా శాశ్వత సిమెంట్ బెంచీలు వేయించిన పూర్వ విద్యార్థులు అభినందనీయులని, రాబోయే రోజుల్లో కూడా మీ క్లాస్మేట్స్ అయిన పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేసి, వారితో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఎస్ టి యు కలసపాడు మండల అధ్యక్షుడు ఎస్వి సత్యనారాయణ ను ఇరువురు హెడ్మాస్టర్లు కోరడం జరిగింది




## నగరం చలితో గజ..గజా

(మొదటి పేజీ తరువాయి)




పానీయాల వ్యాపారం పూర్తిగా మందగించిందని, దుకాణాలకు అద్దెలు, విద్యుత్ చార్జీలు ఈ మూడు నెలలు అప్పులు చేసి చెల్లించాల్సి వస్తుందని శీతల పానీయాల దుకాణాల వ్యాపారులు పెదవి విరుస్తున్నారు.

**జాగ్రత్తలు తప్పనిసరి: వైద్యులు**

చలి తీవ్రత కారణంగా వయస్సు పైబడిన వృద్ధులు, ఆస్మా వ్యాది గ్రస్తులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి. తల, చెవులు కప్పేలా మంకీ టోపీలు, చలి గాలి దూరని దుస్తులు ధరించాలి. ఉదయం రాత్రి వేడి ఆహారాన్ని తీసుకోవాలి. పసి పిల్లలను వీలైనంతవరకు తల్లి వద్దనే ఉంచాలి, కావాల్సిన వెచ్చదనం తల్లి నుండి పిల్లలకు అందుతుంది. వయస్సు పైబడ్డ వారు చలి బారిన పడితే మూతి వంకర పోవడం వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, అను మానం వస్తే తక్షణం ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. ఆల స్యం చేస్తే దీర్ఘకాలంగా వ్యాధితో బాధపడే పరిస్థితి లేకపోలేదు. తగు జాగ్రత్త లు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

## పులివెందుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనితీరును మెరుగుపరుచుకోవాలని ఆయన దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో తుంగభద్ర బ్రాంచ్ కెనాల్ హెచ్ ఎల్ సి చైర్మన్ మా రెడ్డి జోగి రెడ్డి వేంపల్లి ఇన్చార్జ్ అజ్జుగుట్ట రఘునాథ్ రెడ్డి టిడిపి రాష్ట్ర ఉపా ధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి ఏపీ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ అన్నా రెడ్డి ప్రసాద్ రెడ్డి పులివెందుల పట్టణ మాజీ టిడిపి అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి తుండూరు మండల టిడిపి ఇన్చార్జ్ శివ మోహన్ రెడ్డి చక్రా యపేట మండల టిడిపి ఇంచార్జ్ మహేశ్వర్ రెడ్డి వేంపల్లి మండల టిడిపి ఇన్చార్జ్ మునిరెడ్డి వేముల ఇంచార్జ్ బ్రహ్మయ్య కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5జి మొబైల్ ఫోన్లతో సమర్ధవంతంగా అంగన్వాడీ సేవలు..!

(మొదటి పేజీ తరువాయి)

అంగన్వాడీలకు అందచేసిన రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అంగన్వాడీలకు 5జి శ్యాంసంగ్ మొబైల్‌లను ఈ నెల 11వ తేదీన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గారు లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రాజెక్ట్ ల వారిగా అంగన్వాడీ వర్కర్లకు, బ్లాక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ లకు, సూపర్వైజర్ లకు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. డిపార్ట్మెంట్ ఉపయోగిస్తున్న అప్లికేషన్స్, పోషణ ట్రాకర్, బాలసంజీవని లో సమాచారం అప్లోడ్ వంటి సేవలను నిర్వహించేందుకు ఈ మొబైల్ సేవలు ఎంతగానో ఉపయోగపడుతా యన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లాకు సంబంధించి 2494 మందికి 5జి మొబైల్స్ ను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ మొబైల్ ఫోన్ల ద్వారా ఆ శాఖకు సంబంధించిన సేవలను మరింత సమర్థవంతంగా, సులభతరంగా నిర్వర్తించాలని అంగన్వాడీ సిబ్బందికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడి పి.రమాదేవి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన 11 మంది అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

పాలెం ప్రతాప్ రెడ్డి (44), అరవీడు, గాలివీడు మండలం,షేక్ నిజాముద్దీన్ (30), ఆకుల వీధి, కడప, లక్కిరెడ్డి రామకృష్ణారెడ్డి (34), పెద్దముడియం, షేక్ మహమ్మద్ రియాజ్ (51), కడప,సయ్యద్ ఇమ్రాన్ బాషా (32), రాయచోటి.,టి.పొట్టి వెంకటరమణ (42), రామాపురం, సయ్యద్ ఇస్మాయిల్ బాషా (50), కడప, షేక్ జబీవుల్లా (30), కడప, షేక్ ముదస్సర్(25), కడప, ఈ ముద్దాయిలను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిన్న పెద్దయ్య వారి సిబ్బందితో అరెస్టు చేసినట్లు ఇన్చార్జి డిఎస్పి పేర్కొన్నారు. ఈ సమావేశంలో చిన్న చౌక్ సిఐ ఓబులేసు, ఎస్ఐలు రాజరాజేశ్వర్ రెడ్డి, రవికుమార్, వన్ టౌన్ సీఐ చిన్న పెద్దయ్య, ఎస్ఐలు అమర్నాథ్ రెడ్డి, ప్రదీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ ఎస్‌హెచ్‌జీ కుటుంబాలలోని నిరుద్యోగ యువత కొరకు జాబ్ -మేళాల నిర్వహణ

**ఈ నెల 20వ తేదీన కడప మునిసిపల్ కార్పొరేషన్ పరిధి లోని గాంధీనగర్ మునిసిపల్ హైస్కూల్ నందు జాబ్ మేళా**

**ఈ జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోండి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



కడప, మేజర్‌న్యూస్ : నిరుద్యోగ యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు... మంగళవారం జిల్లా సచివాలయంలోని జిల్లా పాలనాధికారి ఛాంబర్ నందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) వారి ఆధ్వర్యంలో ఈ నెల 20 న కడప గాంధీ నగర్ మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహించనున్న పట్టణ ఎస్ హెచ్ జీ కుటుంబాల లోని నిరుద్యోగ యువత కొరకు జాబ్ -మేళాల నిర్వహణ నకు సంబంధించి న గోడ పత్రికలను జిల్లా కలెక్టర్,జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దేశించిన ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త లక్ష్యానికి అనుగుణంగా మెప్మా సంస్థ ఎస్ హెచ్ జీ సభ్యులు మరియు కుటుంబ సభ్యులకు వారికున్న ఆసక్తి అనుభవం నైపుణ్యం ఆధారంగా ఋణ ఆధారిత స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు.దీని కొరకు జాబ్- మేళాల నిర్వహణ లో విశిష్ట అనుభవం ఉన్న "నిపుణ- హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ" తో మెప్మా సంస్థ ఒప్పందం కుదుర్చుకుని జాబ్ మేళాలను నిర్వహించి ఉద్యోగ అవకాశాలను సంఘ సభ్యుల కుటుంబాల లోని నిరుద్యోగ యువతీ యువకులకు కల్పించ బడుతుందని తెలిపారు.. . ఈ జాబ్-మేళాలో పేరొందినటువంటి "ఫ్యూచర్ %ు% సొల్యూషన్స్,ఇన్నోవ్ సోర్స్ సర్వీసెస్,హెటిరో లబ్స్, ఏర్ డీల్ కాపిటల్, మెడ్ ప్లస్ హెల్త్ సర్వీసెస్, ఫ్యూచర్ ప్రాపర్టీ గ్రూప్, భారత్ ఫైనాన్షియల్ ఇంక్లుషన్,తల్స్ వర్క్ టెక్నాలజీస్,ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్,ఆక్సీస్ ఎన్ఐఐటి,మనిపాల్,జస్ట్ డైల్,పేటియం,హెచ్ఎడిబి ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎంఆర్ఎఫ్,ప్రీమియర్ హెల్త్ కేర్,భారత్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్స్" మొదలగు కంపెనీ లు పాల్గొని వారి కంపెనీ లలో ఎస్ హెచ్ జీ కుటుంబాలలోని నిరుద్యోగ యువతీయువకులకు వారి అర్హతలను బట్టి ఉద్యోగాలు కల్పించబడతాయనన్నారు. ఈ నెల 20వ తేదీన కడప మునిసిపల్ కార్పొరేషన్ పరిధి లోని గాంధీనగర్ మునిసిపల్ హైస్కూల్ నందు ఉ.10గంటలకు జాబ్ మేళా ప్రారంభించ బడుతుందని తెలిపారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జాబ్ -మేళా లో పాల్గొనదలచిన ఎస్ హెచ్ జీ కుటుంబాలలోని నిరుద్యోగ యువతీ యువకులు వారి వివరాలను మెప్మా వెట్-సైట్ లో ప్రత్యేకంగా డిజైన్ చేసిన వెబ్-పేజి https://jobmela.mepmaap.com. వివరాలను నింపి ఆన్లైన్లో నమోదు చేసుకోవడం జరిగిందనన్నారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు 18 నుండి 35 సంవత్సరముల వయసు ఉండాలన్నారు. పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, బిటెక్, యంటెక్, డిగ్రీ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్హతలు కలిగి ఉండాలన్నారు. పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘ సభ్యులు, కుటుంబ సభ్యులు మాత్రమే అర్హులన్నారు. వై.యస్.ఆర్.కడప జిల్లా 08 మునిసిపాలిటీల పరిధిలోని స్వయం సహాయక సంఘలలో పై అర్హత కలిగిన సంఘ సభ్యులు, కుటుంబ సభ్యుల నిరుద్యోగులు ఈ జాబ్ మేళా కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఎవరైనా ముందుగా రిజిస్టర్ చేసుకోవచ్చు లేదా డైరెక్ట్ గా జాబ్ మేళా నిర్వహించే రోజు కూడా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా మొత్తం 15 కంపెనీలు ప్రత్యక్షంగా జాబ్-మేళాలో పాల్గొని అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసుకుంటాయని తెలిపారు.

# నంది మండలంలో నాకాబంది

## పాల్గొన్న రూరల్ సి.ఐ. చల్లని దొర



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** మండలంలోని నంది మండలం ప్రాంతంలో పెండ్లిమర్రి రూరల్ సీఐ చల్లని దొర నేతృత్వంలో పెండ్లిమర్రి మరియు వీరపునాయుని పల్లి పోలీస్ సిబ్బంది కలిసి సమన్వయంతో ఉదయం 6 నుండి 8 గంటల వరకు నాకాబంది నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు పలు వెనుకబడిన తరగతుల ఇళ్లలో సోదాలు నిర్వహించటం జరిగింది... అలాగే సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు క్రిమినల్ చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు.. ఆటో డ్రైవర్లకు, బైక్ రైడర్లకు, సాధారణ ప్రజలకు రోడ్డు భద్రత గురించి అలాగే మహిళలకు మహిళా భద్రత సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

## యుటిఎఫ్ చెన్నూరు మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** విద్యారంగ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు. మంగళవారం ఉదయం చెన్నూరు ఎంఆర్సి నందు మండల అధ్యక్షులు నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన చెన్నూరు మండల కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాల ద్వారా సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ ముందుంటుందని తెలిపారు. సర్వీస్ లో ఉన్న టీచర్లు అందరూ తప్పనిసరిగా టెట్ పాస్ అవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రివ్యూ పిటేషన్ వేయాలని కోరారు. 2010 సంవత్సరానికి ముందు ఉపాధ్యాయ అర్హత పరీక్ష లేకుండా ప్రభుత్వాలే నియామకాలు జరిపాయని, అలాంటప్పుడు టెట్ పాస్ అవ్వాలనే నిభంధన నుంచి మినహాయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వమే ఆలస్యం చేయకుండా సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం యుటిఎఫ్ చెన్నూరు మండలం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా ఈ పార్థసారథి, అధ్యక్షులుగా ఎస్ శివప్రసాద్, సహాధ్యక్షులుగా బి. వెంకటేశ్వర్లు, ఎస్ ఫాతిమా సుల్తానా, ప్రధాన కార్యదర్శిగా కే.వెంకటేష్వర్ రెడ్డి, ట్రెజరర్‌గా వసంత కుమార్, జిల్లా కౌన్సిలర్లుగా కే.వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్.శివప్రసాద్, ఎం.నాగిరెడ్డి, కే.గంగన్న, మండల కార్యదర్శులుగా జయరాజు, శ్రీనివాసులు,విజయభాస్కర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివప్రసాద్, వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రం విడుదల చేసిన మెమో 57 ప్రకారం 2004కు ముందు నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగం లో చేరిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ను అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. కేంద్రం అమలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం వారికి పాత పింఛను విధానాన్ని అమలు చేయకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. భోధనేతర పనుల భారం ఉపాధ్యాయుల పై అంతకంతకు పెరుగుతోందన్నారు. ఉపాధ్యాయులను భోధనకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు.ట్రాన్సఫర్ అయినప్పటికీ,ఇంకా రిలీవ్ కాని ఉపాధ్యాయులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వారిని వెంటనే కొత్త పాఠశాలలకు పంపాలని డిమాండ్ చేశారు.

## హెల్మెట్ ధారణ పై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిన్న పెద్దయ్య ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించడం పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళ వారం ఉదయం స్టేషన్ ఎస్సైలు అమర్ నాథ్ రెడ్డి, ప్రదీప్ కుమార్ తో పాటు సిబ్బంది హెల్మెట్ ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం నగర ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసులు స్టేషన్ నుండి వన్ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని సిఐ చిన్న పెద్దయ్య కోరారు.



# అబాకస్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ వైష్ణవి పాఠశాల విద్యార్థులు

## అభినందించిన కరస్పాండెంట్, ప్రిన్సిపాల్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** కడప జిల్లా మైదుకూరులోని మాంటిస్సోరి హైస్కూల్‌లో 2025- 26 విద్యా సంవత్సరానికి గాను విశ్వం ఎడ్యుకేట్ వారు నిర్వహించిన జోనల్, జిల్లా స్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ కాంపిటీషన్‌లలో పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచి బహుమతులను గెలుచుకున్నారు.అబాకస్ జూనియర్స్ లెవెల్ రెండో విభాగంలో బెస్ట్ పెర్ఫార్మర్ బహుమతిని బి.సాయి చేతన్, అబాకస్ సీనియర్ లెవెల్ మూడోవ విభాగంలో ఛాంపియన్ బహుమతిని గురుదీపక్‌లు గెలుచుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. బహుమతులు పొందిన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఆర్. వి. రామకృష్ణ అభినందించారు. తమ పాఠశాల అన్ని పోటీలలో ముందంజలో ఉంటుందని, ఎంతటి లక్ష్యాన్ని అయినను తమ విద్యార్థులు సాధిస్తారని ధీమాను వ్యక్తం చేస్తూ తెలిపారు. అదే విధంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. కళ్యాణి విద్యార్థుల ప్రతిభ పట్ల హర్షం వ్యక్తం చేశారు. బహుమతులను గెలుకున్న విద్యార్థులను స్కూల్ ఇన్చార్జ్ కేశవ రాయుడు, వైస్ ప్రిన్సిపాల్ నమిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారన్న విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.

# రిమ్స్ ఆస్పత్రిలో హీమోఫీలియా రోగులకు అవగాహన కార్యక్రమం



**కడప రిమ్స్, మేజర్‌న్యూస్:** కడప రిమ్స్ ప్రభుత్వ ఆస్పత్రిలో హీమోఫీలియా రోగుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కడప చాప్టర్ హీమోఫీలియా సొసైటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హీమోఫీలియా రోగులకు అవసరమైన చికిత్సలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆధునిక వైద్య విధానాలపై వైద్య నిపుణులు విస్తృతంగా అవగాహన కల్పించారు. అలాగే ఇంటాస్ (ఇంటస్) ఫౌండేషన్ సహకారంతో రోగులకు అవసరమైన వైద్య సహాయం అందించామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ ఆస్పత్రికి చెందిన పలువురు వైద్యులు పాల్గొని రోగులకు విలువైన సూచనలు చేశారు. డా. మల్లి కృష్ణతుల (అసోసియేట్ ప్రొఫెసర్), డా. సింధూజ (అసిస్టెంట్ ప్రొఫెసర్ – ట్రాన్స్‌ఫ్యూషన్ మెడిసిన్), డా. రాజేంద్ర ప్రసాద్ (అసిస్టెంట్ ప్రొఫెసర్), డా.సంధ్య (అసిస్టెంట్ ప్రొఫెసర్), డా. విష్ణు వందనా (డెక్ ఇన్‌చార్జ్ – పీడియాట్రిక్స్),డా. సంపత్ (డెంటల్ సర్జరీ), డా. ఫక్రుద్దీన్ (ఫిజియోథెరపీ) పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి సుమారు 200 మందికి పైగా హీమోఫీలియా రోగులు హాజరై, వైద్యుల సూచనలు పొందారు.

## నరసింహారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన వైకాపా నాయకులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని సింగల్ రెడ్డి నరసింహారెడ్డి (బ్రాందీ షాప్ నర్సింహారెడ్డి) మంగళవారం ఉదయం ఉదయం గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, నేలటూరి జయరాం రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సీఎం.బాష, వడ్డమానురాజారెడ్డి, చపాటి నారాయణరెడ్డి, సురేష్, ఆంజనేయులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా బ్రాందీ షాప్ నరసింహారెడ్డి అంటే ప్రతి ఒక్కరికి సుపరిచితులన్నారు. ఇలా హఠాత్తుగా చనిపోవడం బాధాకరమైన విషయం అన్నారు.

# ఖో ఖో జూనియర్స్, సీనియర్స్ జిల్లా జట్ల ఎంపిక



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా ఖోఖో జూనియర్స్ (బాల, బాలికలు), సీనియర్స్ (పురుషులు, మహిళలు) జట్లను మంగళవారం ఎంపిక చేసినట్లు ఖో ఖో సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కె. రామ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ ఎంపికలు సీ.కే. దిన్నె మండలం కృష్ణాపురంలోని నారాయణ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఖో ఖో సంఘం జిల్లా కార్యదర్శి జే. నరేంద్ర మాట్లాడుతూ, జూనియర్స్ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 19 నుంచి 21 తేదీల వరకు జె. పంగులూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అలాగే సీనియర్స్ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 24 నుంచి 26 తేదీల వరకు కృష్ణా జిల్లా గుడివాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. జూనియర్స్ జిల్లా ఖో ఖో జట్టుకు క్రీడా దుస్తులను కే.వై.ఆర్. ఎస్టేట్ (సుధీర్) స్పాన్సర్ చేయగా, సీనియర్స్ జిల్లా ఖో ఖో జట్టుకు పురుషుల విభాగంలో యూనిక్స్ (యూనిసెక్స్ బ్యూటీ సెలూన్), కడప, మహిళల విభాగంలో డాక్టర్ కె. రామ సుబ్బారెడ్డి (యోగి వేమన యూనివర్సిటీ) క్రీడా దుస్తులు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా స్పాన్సర్లకు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శివ బాబు, డాక్టర్ కె. రామసుబ్బారెడ్డి, నారాయణ పాఠశాల ఏజీఎం హరీష్ బసవరాజు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఖో ఖో, కబడ్డీ వంటి క్రీడలు మన దేశానికి చెందిన పురాతన క్రీడలని, ఖో ఖో ఆడే క్రీడాకారుడు ఏ క్రీడనైనా సులభంగా ఆడగల సామర్థ్యం కలిగి ఉంటాడని అన్నారు. క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో తమ ప్రతిభను చాటి ఉమ్మడి కడప జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాల్లో క్రీడా కోటాను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. డీఎస్సీ%–%2025లో క్రీడాకారులకు రాత పరీక్షలు లేకుండా క్రీడా ప్రతిభ ఆధారంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం వల్ల పేద కుటుంబాల నుంచి వచ్చిన ఎంతో మంది క్రీడాకారులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచే క్రీడల్లో రాణిస్తే ఆరోగ్యంతో పాటు మానసిక ధైర్యం పెరుగుతుందని, జీవితంలో వచ్చే ఒడిదుడుకులను క్రీడాకారులు ధైర్యంగా ఎదుర్కొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖో ఖో సంఘం సభ్యులు సుధీర్, లక్ష్మి, రవి, పవన్ కుమార్, వెంకటసుబ్బయ్య, కృష్ణయ్య, లక్ష్మణ్, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

### మున్సిపల్ కమిషనర్ రాముడు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూనిఫైడ్ సర్వేకు మున్సిపాలిటీ ప్రజలందరూ సకరించాలని మున్సిపల్ కమిషనర్ రాముడు అన్నారు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో యునిఫైడ్ సర్వే ప్రారంభం సందర్భంగా ఆయన సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యూనిఫైడ్ సర్వే ప్రారంభం అయిందని ఈ సర్వే ద్వారా ప్రజల నుండి సమగ్ర కుటుంబ ఆర్థిక సామాజిక విద్యా ఉద్యోగ సంబంధిత సమాచారం సేకరించే విధంగా సర్వేను ప్రభుత్వం రూపకల్పన చేసింది అన్నారు సుమారు నెలరోజులపాటు మున్సిపాలిటీ పరిధిలో ప్రతి గడపకు వెళ్లి ఆ కుటుంబంలోని ప్రతి వ్యక్తి యొక్క సమాచారాన్ని సేకరించాలన్నారు ఈకేవైసీ ద్వారా సర్వే చేయవలసి ఉంటుందని సిబ్బందికి తెలియ చేశారు ప్రభుత్వం నుంచి అందే పథకాలు ఇతర ప్రయోజనాల కొరకు ఉపయోగపడుతుందని తెలియజేశారు ప్రజలందరూ సర్వేకు సహకరించాలని కోరుతున్నామన్నారు కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కుల లిస్టు పోయినది

**వైఎస్అర్ కడప జిల్లా, వేముల మండలం, గొల్లల గూడూరు గ్రామానికి చెందిన జి. ప్రవల్లిక వేముల నుండి కడపకు వెలుతుండగా వేముల బస్టాండ్ నందు పది మార్కుల లిస్టుతో పాటు హార్టీకల్చర్ మార్కులిస్ట్ పోయినది. ఎవరికైనా దొరికింటే ఈ క్రిందిఫోన్ నెంబర్లుకు 7569824646, 9392021123 9 తెలపగలరు.**

## కేవీకే ఊటుకూరు ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవం




**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కె.వి.కె, ఊటుకూరు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్షేత్ర ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా మంగళవారం వల్లూరు మండలంలోని తోలుగంగనపల్లి గ్రామంలో కేశవరెడ్డి గారి పొలంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.వి.కె శాస్త్రవేత్త డాక్టర్ వి. శిల్పకళ మాట్లాడుతూ, టి.సీ.జి.ఎస్-1694 (విశిష్ట) అనే వేరుశనగ రకం ఆకు మచ్చ తెగులు మరియు బెట్టను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉందని తెలిపారు. ఈ రకం పంట వేసిన 110 రోజుల్లోనే చేతికి వస్తుందని, అలాగే ఎకరాకు సుమారు 12 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు ఈ రకం అనుకూలంగా ఉండటంతో రైతులు ఈ రకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం నుండి తెగుళ్ల శాస్త్రవేత్త డాక్టర్ వి. మాధురి, మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి, వి ఏ యే దొరబాబు పాల్గొనగా, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై శాస్త్రవేత్తల నుంచి పంట సాగు సంబంధిత సలహాలు, సూచనలు పొందారు.

## ఏపీటీఎఫ్ 257 రీజియన్ కార్యవర్గ సమావేశం




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల ఏపీటీఎఫ్ 257 రీజియన్ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్లర్ సురేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ సి ఆర్ ఎం టి లను విద్యాశాఖ లో రెగ్యులర్ చేయాలని అలాగే పి ఆర్ సి, ఐ ఆర్ లను వెంటనే ప్రకటించాలన్నారు. ఉద్యోగులకు రావలసిన బకాయిలపై ప్రభుత్వం వెంటనే స్పందించి విడుదల చేయాలన్నారు. కాశినాయన మండల ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం. అధ్యక్షులుగా చంద్ర, ప్రధాన కార్యదర్శిగా వెంకటరామిరెడ్డి. ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి సమక్షంలో ఎస్‌ఏ కాసినాయన మండలం ఏపీటీఎఫ్ 2025 - 2026, 2026- 2027 రెండు సంవత్సరాల సంబంధించి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా చంద్ర, ప్రధాన కార్యదర్శిగా వెంకటరామిరెడ్డి, ఆర్థిక కార్యదర్శి గా చంద్రశేఖర ఆచారి, రీజియన్ గౌరవ సలహాదారులుగా రమణారెడ్డి ఉపాధ్యక్షులుగా వేణుగోపాల్,దేవరాజు, బ్రహ్మారెడ్డి కార్యదర్శులు గా గురివిరెడ్డి, ప్రసాద్, వెంకటస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## అంతర విశ్వవిద్యాలయ హ్యాండ్‌బాల్ పోటీలకు కే.ఎల్.ఎం విద్యార్థిని ఎంపిక



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలంలోని కే.ఎల్.ఎం కళాశాలకు చెందిన విద్యార్థిని అంతర విశ్వవిద్యాలయ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికై కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈసీఈ విభాగంలో నాలుగో సంవత్సరం చదువుతున్న పి. విహిత ఇటీవల జేఎన్‌టీయూ అనంతపురం పరిధిలోని కళాశాలల మధ్య నిర్వహించిన హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీల్లో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. ఆమె ప్రదర్శనను గుర్తించిన ఎంపిక కమిటీ, జేఎన్‌టీయూ అనంతపురం యూనివర్సిటీ జట్టులో ఆమెకు చోటు కల్పించింది. మార్చి 2026లో కేరళ రాష్ట్రం కొట్టాయం లోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించనున్న అంతర విశ్వవిద్యాలయ హ్యాండ్‌బాల్ పోటీల్లో పి. విహిత జేఎన్‌టీయూ అనంతపురం జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రాజేశ్వరి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రత్నమ్మలు పి. విహితను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## జిల్లా సమగ్రభివృద్దే సిపిఐ ఎమ్‌యల్ లిబరేషన్ పార్టీ లక్ష్యం

### జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించాలి

### జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టు పరిశ్రమలు . సేయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చెయ్యాలి




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను మూతపడిన పరిశ్రమలను కడప ఉక్కు ఫ్యాక్టరి వాటికీ నిధులు కేటాయించక పోతే కూటమి ప్రభుత్వం పై తిరుగు బాటు తప్పదని సిపిఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా స్టాటింగ్ కమిటి మెంబర్ ఎస్, చంద్రశేఖర్ హెచ్చరిక చేసారు.మంగళవారం స్థానిక భగత్ సింగ్ నగర్ ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు .ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ 6,7 తేదీలలో జిల్లా పరిషత్ హాల్ లో జరిగిన రాష్ట్ర మహాసభలలో జిల్లా సమగ్రబి వృద్ధిపై చర్చ జరిగిందని అందులో ముక్యంగా కడప జిల్లా ఉక్కు పరిశ్రమ మూత పడిన షుగర్ ఫ్యాక్టరి కడప బెంగళూరు రైల్వే మార్గం బద్వేల్ నియోజక వర్గంలోని సోమశిల నుండి బద్వేలుకు నీటి పారుదలకై గత టీడీపీ ప్రభుత్వంలో ఇదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన జీవో ను అమలుచెయ్యాలని బకరాపేట గిద్దలూరు రైల్వే మార్గం బద్వేలు పెద్దచెరువు కలసపాడు దగ్గర వున్న రాచ్చేరువును మినీ రిజర్వాయర్ గా చెయ్యాలని జిల్లాలోని 7 నియోజక వర్గాలల్లో ఆయా నియోజక వర్గాలల్లో దొరుకుతున్న సంపద ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చెయ్యాలని వారు డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో జిల్లాకమిటి సభ్యులు కె, జకరయ్య, అల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ బి,అనిల్ కుమార్ సిపిఐ యమ్ యల్ లిబరేషన్ ఏరియా కమిటీ సభ్యులు కె, బాబు ఎమ్, విజయరావు, చంద్రపాల్ సి, నారాయణ, వెంకట రమణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమం పై శిక్షణ



**మైదుకూరు మేజర్‌న్యూస్:** పోలియో చుక్కలు అనేవి పోలియో వైరస్ వల్ల వచ్చే శాశ్వత పక్షవాతం నుండి పిల్లలను రక్షించడానికి నోటి ద్వారా ఇచ్చే సురక్షించిన మరియు ప్రభావవంతమైన టీకాలు, వీటిని పుట్టినప్పటి నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో కార్యక్రమాలు లేదా సాధారణ టీకా షెడ్యూల్‌లో భాగంగా ఇస్తారు, ఇది పోలియో వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ నెల 21/12/2025 తేదీన జరగబోయే పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం అమలు కోసం, బద్వేల్ డివిజన్ పరిధిలోని ఓనిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం (16.12.2025) వ్యాక్సినేటర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బద్వేల్ ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వి. మల్లేష్ సిబ్బందికి ఈ శిక్షణలో పోలియో చుక్కలు వేసే విధానం, బూత్‌ల నిర్వహణ మరియు ఇంటింటి సర్వే వంటి కీలక అంశాలపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మైదుకూరు మునిసిపల్ కమీషనర్ రంగస్వామి, తహశీల్దార్ వి. రాజా నరసింహ, ఓనిపెంట వైద్యులు డా. జె. వి. శ్రీకాంత్, డా. తేజ్ దీప్ వర్మ మరియు GV dŸçÔ PHC వైద్యులు పి. శ్రీనాథ్ రెడ్డి, హెల్త్ సూపెర్వైజర్స్, రూట్ సూపెర్వైజర్స్ స్థానిక మెడికల్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.


## గంగమ్మకు జల హారతి ఇచ్చిన లతమ్మ

### పులివెందుల జీవనాడి యర్రబల్లె చెరువుకు జలకళ - జలహారతి ఇచ్చిన జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల ప్రజల, రైతుల చిరకాల వాంఛ, మండల జీవనాడి అయిన యర్రబెల్లి చెరువుకు కృష్ణా జలాలు పరవళ్ళు తొక్కుతూ చేరుకున్నాయి. ఈరోజు పులివెందుల తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ శ మారెడ్డి లతా రెడ్డి చెరువు వద్దకు చేరుకుని, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా జలహారతి సమర్పించారు. ఈ సందర్భంగా లతా రెడ్డి మాట్లాడుతూ యర్రబల్లె చెరువుకు నీరు రావడం నాకు పట్టరాలేనంత ఆనందాన్ని ఇస్తోందని ఉద్వేగంగా తెలిపారు. 1400 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తూ ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో జారీ చేయడం ఆనందంగా ఉందన్నారు "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల కష్టాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన నీటిని విడుదల చేయడం హర్షణీయం. ఎర్రబల్లి చెరువు నిండుతుంటే ఈ ప్రాంత అంతా రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోంది. ఇంతటి గొప్ప కార్యానికి శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, పులివెందుల రైతుల తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని లతా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు రైతులు, పాల్గొన్నారు.



## అంబకపల్లి ఘాట్ రోడ్లో కారు బైకు యాక్సిడెంట్




**లింగాల మేజర్‌న్యూస్ :-** లింగాల మండలంలోని అంబకపల్లి గ్రామసమీపంలోని ముదిగుబ్బ ఘాటు రోడ్డు నందు ముదిగుబ్బకు చెందిన టమోటానర్సరీ కటారి శ్రీకాంత్ మరియు కావేటి గణేష్ అను ఇద్దరు Ap 02 BG 0469 బైకు మీద తమ సొంత పని మీద పులివెందులకు వస్తూ ఉండగా మార్గమధ్యంలో AP39RU 8650 నంబర్ గల టాటా నెక్సన్ కారు పులివెందుల వైపు నుండి ముదిగుబ్బ వైపుకు వస్తూ ఉండగా మార్గామాధ్యములో ఇద్దరు వ్యక్తులు ప్రయాణిస్తున్న బైకును కారు గుద్దగా వారు ఎగిరి రోడ్డు మీద పడి కటారి శ్రీకాంత్ కు కుడికాళి మడిమ దగ్గర మరియు మోకాలి కింది భాగంలో రెండు చోట్ల విరిగినట్టు అలాగే కావేటి గణేష్ అను వ్యక్తికి కుడి మోకాలు చిప్ప పగిలినట్టు తలపై గాయాలు అయినట్టు వారు తెలిపారు. వారిని మెరుగైన వైద్యం కోసం అనంతపురం గవర్నమెంట్ హస్పెటలకు తలరించినట్టు వారి బంధులు తెలిపారు.

## మలేరియా రిజిస్టార్‌లు పంపిణి




**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల డివిజన్ పరిధిలోని రెండు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తొమ్మిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మౌనిద్దీన్ ద్వారా పులివెందుల డివిజన్ ల్యాబ్ టెక్నీషియన్లకు మలేరియా కు సంబంధించిన ఎం ఎఫ్ - 8 పుస్తకములు సరఫరా చేయడమైనది ఈ కార్యక్రమములో డాక్టర్: ఖాజా మోనిద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కార్యకర్త ప్రతిరోజు ఇంటింటా ఫీవర్ సర్వే లార్వా సర్వే నిర్వహించాలని ఎక్కడైనా జ్వరాలు ఉన్నట్లయితే సంబంధిత పి.హెచ్.సి వైద్యాధికారి గారికి మరియు సూపర్వైజర్ కు తెలియజేయాలని, ప్రతి ఆరోగ్య కార్యకర్త తప్పనిసరిగా బుధవారం, ప్రతి శనివారము ల్యాబ్‌కు రక్త పూతలు అందజేయాలని డాక్టర్: ఖాజాముద్దీన్ తెలిపారు. సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, గంగ శేఖర్ ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ పాల్గొన్నారు


## పదో తరగతి విద్యార్థులకు జీవశాస్త్ర పుస్తకం పంపిణీ



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం ఆజాద్ నగర్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు ఆసక్తితో, ఇష్టపడి చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మహమ్మద్ మునిం అన్నారు. ఆయన చింతకొమ్మదిన్నె మండలంలోని ఆజాద్ నగర్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల కోసం తాను రూపొందించిన జీవశాస్త్రంలోని ముఖ్యమైన పాఠాలు, ప్రశ్నలు, లఘు ప్రశ్నలతో కూడిన ఒక ప్రత్యేక పుస్తకాన్ని తయారుచేసి, తోటి ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు. దీనివల్ల విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్తార్ ఫైజి, ఖాదర్ రామకృష్ణంరాజు, షీలా, షహీన్ తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పార్టీ బలోపేతం చేద్దాం

- వైసిపి కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** కలిసి కట్టుగా ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతం చేద్దాం అని వైఎస్ఆర్సీపీ వేంపల్లె మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పిరమిడ్ నగర్, 9వ ఎంపిటిసి పరిధిలో భారతీ, షల్మా ల ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేశారు. అనంతరం పార్టీ అభివృద్ధికి సాయశక్తులా కృషి చేయాలని, తమకు కేటాయించిన వివిధ విభాగాల్లో కమిటీని బలపర్చి, పార్టీ విధి విధానాలపై ప్రజల్లో తీసుకెళ్లేందుకు దోహద పడాలన్నారు. ప్రజా వ్యతిరేక పాలన పట్ల, అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుదామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి, యువ నాయకుడు రోహన్ నాగిరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, మండల ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, నాయకులు రెడ్డయ్య, షేక్షావలి, ప్రేమ్ సాగర్ రెడ్డి, కమతం రాజా, పోలేపల్లి గణేష్, ముత్యాల బాబు, చిలకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై సచివాలయపు సిబ్బందికి శిక్షణ



**గోపవరం మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండలప్రజా పరిషత్ కార్యాలయము మంగళవారం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కు సంబంధించి మండల పరిధిలోని అందరూ సచివాలయపు సిబ్బందికి టీ ఓ టి యం. వి. రమణ రాజు , డబ్ల్యూ ఈ ఏరాచాయపేట వారి ద్వారా శిక్షణ తరగతులను నిర్వహించడమైనది. రాష్ట్ర వ్యాప్తముగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే 2025 కు సంబందించి అధికారులు ప్రతి ఇంటికి వెళ్ళి వివరములను సేకరించి యాప్ నందు నమోదు చేయవలసినదిగా సదరు శిక్షణ కార్యక్రమము యందు తెలియచేయడము జరిగినది ఈ శిక్షణ కార్యక్రమమునకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మరియు సచివాలయపు సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## రైతులకు పంటలపై అవగాహన

ఏ డి ఏ,నరసింహారెడ్డి, సరస్వతి




**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని జంబాపురం మరియు గొల్లపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి పాల్గొని రైతులకు పంట పొలాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి అవగాహన కల్పించారు. రబి లో సాగు చేసే పంటలైన శనగ, వేరుశనగ, మినుము పెసలు, వరి వంటి పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలను మరియు ఎరువుల యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. జీవన ఎరువులు వివిధ పంటలలో ఏ విధంగా వాడాలో తెలియజేశారు రైతులు తప్పనిసరిగా భూసంరక్షణ కొరకు జీవన ఎరువులను, పచ్చి రొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంపొందించాలని తెలిపారు. భూసార పరీక్షల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యాన్ని రైతులకు మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి వివరించినారు. రబ్బీలో సాగు చేసే పంటలకు ఈ పంట నమోదు రేపటి నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు గిరిబాబు రైతులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రికి ఎంపీ వినతి



**పులివెందుల మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరుకు నూతన కేంద్రీయ విశ్వవిద్యాలయంను మంజూరు చేయాలని ఢిల్లీలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలసి కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి తిరుపతి ఎంపీ గురుమూర్తి కలసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కేంద్రీయ విశ్వవిద్యాల వలన గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు

## ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి వార్షికోత్సవం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలంలోని పాత రామాపురం వద్ద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు సందర్భంగా సీతారామ లక్ష్మణ హనుమంతుని నూతన విగ్రహాలకు సంప్రోక్షణ వేద పండితులు నిర్వహించారు ఉదయం గణపతి పూజ పుణ్య వాచనం స్వామివారికి అభిషేకాలు జలధివాసం హోమాలు పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం సీతారాముల కళ్యాణం నిర్వహించారు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కోలాట బృందం వేసిన కోలాటం భక్తులకు అలరించింది.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం



**పులివెందుల మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు అందరూ సమిష్టి కృషిగా పని చేయాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాదులు అన్నారు. మంగళవారం పులివెందుల పట్టణంలోని మైత్రి లేఅవుట్ లో గ్రామ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీల ద్వారానే పార్టీని బలోపేతం చేసేందుకు గ్రామ కమిటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అన్ని స్థానాల్లో గెలిపించి మన సత్తా చాటాలన్నారు. గ్రామ కమిటీల సమావేశాలకు మహిళలు కూడా విరివిగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ రెండోసారి జగన్మోహన్ రెడ్డి నే చేసుకుంటే మన ప్రాంతం అంతా అభివృద్ధితో పాటు ప్రజలందరూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పులివెందుల వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్. రిటైర్డ్ అధ్యాపకులు రామకృష్ణారెడ్డి. రసూల్ భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి కనక రంగాపురం మధు కొమ్మది నరసింహారెడ్డి హాఫీజ్. బాలుడు, శివనాథ్ యాదవ్, రామానాయుడు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఓంకారం రమణా స్వామికి అభినందనలు తెలిపిన శ్రీశ్రీ మాతాంగి పీఠాధిపతి

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రముఖ జ్యోతిష్య, వాస్తు పండితుడు శ్రీ ఓంకారం రమణా స్వామి గత 16 దినములు గరుడ పురాణం, ప్రవచనం సంపూర్ణముగా చెప్పినందుకు శ్రీశ్రీశ్రీ మాతంగిపీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాతంగానందగిరి స్వామి వారు అభినందనలు తెలుపుటకు మంగళవారం ఆశ్రమమునకు వచ్చారు. అలాగే గ్రామదేవత, మైదుకూరు ఇలవేల్పు శ్రీ శ్రీ పెద్దమ్మతల్లికి కుంకుమార్చన చేశారు. తదనంతరం ఆధ్యాత్మిక క్షేత్రము నందు మాతృమూర్తులకు ,మైదుకూరు గ్రామప్రజలకు సందేశము చేశారు వారికి మైదుకూరు గ్రామ ప్రజలు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామానూరు శ్రీనివాసులు, గురుస్వామి వేణుగోపాల స్వామి, భక్తులు పాల్గొన్నారు...






## పిడుగు పల్లెలో పొలం పిలుస్తుంది

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోనిపిడుగుపల్లి, పుల్లారెడ్డిపల్లె గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్లో వేసుకొనే ప్రతి పంట నీ కచ్చితంగా ఈ పంటనమోదు చేసుకోవాలి అని అదే విధంగా అధిక యూరియా వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం పద్ధతులు ఆచరించి ఆరోగ్యకరమైన పంటలు పండించుకోవాలి అని రైతులకి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి విజయ కుమార్ మాట్లాడుతూ రైతు ను రాజు చేయడమే ఈ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని తక్కువ పెట్టబడి తో ఎక్కువ దిగుబడి ఇచ్చే రకాలు సాగు చేసుకోవాలి అని రైతులుకు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు హర్ష సునీల్ పాల్గొన్నారు

# ధ్యానంతో మానసిక ప్రశాంతం సాధ్యం

**కడప టౌన్ , మేజర్‌న్యూస్ :** నిత్యం ధ్యాన సాధన ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత పొందవచ్చని మానసిక ప్రశాంతతను పొందవచ్చని ప్రముఖ గుండె వైద్య నిపుణురాలు డాక్టర్ అంపా బత్తిని గౌరీ అన్నారు. మంగళవారం నగరంలోని కడప ఓంశాంతి నగర్ సేవా కేంద్రంలో ప్రత్యేక రాజయోగ ధ్యానం మహిళలకు నిర్వహించారు. ఆంధ్ర- కర్ణాటక సబ్ జోన్ అదనపు ఇన్చార్జ్ రాజయోగిని బి కే. గీత దీది ఆధ్వర్యంలో 3 రోజులు జరుగు దివ్య దర్శనీయ మూర్తిగా తయారుచేసే తపస్య భట్టి (అనగా ప్రత్యేక రాజయోగ మెడిటేషన్) కార్యక్రమం ను జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఆంధ్ర- కర్ణాటక సబ్ జోన్ ఇన్చార్జ్ రాజయోగిని బి కే లీలా దీదీ, కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ రాజయోగిని బికె విజయ దీదీ, కరీంనగర్ నుండి వచ్చిన రాజయోగిని బి కే మనీషా దీదీ లు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌరీ మాట్లాడుతూ ప్రపంచమంతా భగవంతునిమయం అని తెలిపారు. ప్రతి ఒక్క మనిషిలో దేవుడు ఉంటాడని అన్నారు. గీత అక్కయ్యలు చేస్తున్న భగవంతుని సేవ అమూల్యమైనదని తెలిపారు. కుల మతాలకతీతంగా ఇక్కడ సోదరభావంతో అందరూ కలిసి మెలిసి ఉండడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరు కూడా




ధ్యాన సాధన చేయాలని సూచించారు. రాజయోగిని బీకే గీత దీదీ మాట్లాడుతూ సృష్టిలో భగవంతుడు ఒకరేనని తెలిపారు మానవులంతా కూడా సోదర సోదరీమణులైన అన్నారు. ఈ జాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో బ్రహ్మా కుమారి అక్కయ్యలు ఈశ్వరి,నందిని, ప్రదీప, కావ్య,సేంటర్ మీడియా ఇన్చార్జ్ శ్రీనివాసరావు, బ్రహ్మావత్సలు 180 మంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కర్ర సాము పోటీల్లో సత్తా చాటిన గడ్డం సుజన్ కుమార్



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప నగరం చెమ్ము మియా పేటకు చెందిన గడ్డం శ్రీనివాసులు కుమారుడు గడ్డం సుజన్ కుమార్ స్కూల్ గేమ్స్ లో భాగంగా గుంటూరు లోని వెనిగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 13, 14 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి కర్ర సాము పోటీల్లో సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయ స్థాయిలో తమ కుమారుడు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని తల్లిదండ్రులు గడ్డం శ్రీనివాసులు, గడ్డం సుజాత సంతోషం వ్యక్తం చేశారు. ఇంత స్థాయికి ఎదగడానికి కారణమైన జె సి ఎస్ కలరి అకాడమీ,కోచ్ జయచంద్ర కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతీయస్థాయికి ఎంపికైన తమ కుమారుడు ఢిల్లీలో జనవరి 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని గడ్డం శ్రీనివాసులు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి

## సీఐ హేమ సుందర్ రావు, ఎస్సై కొండారెడ్డి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోరుమామిళ్లలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రమాదాల నివారణను అరికట్టాలనే ఉద్దేశంతో పట్టణంలో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్రావు మరియు ఎస్ఐ కొండారెడ్డి లు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడుపుతూ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు పోలీసులు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అధిక ప్రమాదాలతో ప్రాణ నష్టం జరుగుతున్న దృష్ట్యా ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు.

# సమస్యను వెంటనే పరిష్కరించిన నగరపాలక వైద్యాధికారి డాక్టర్ రమేష్



కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : సోమవారం ప్రజా సమస్య పరిష్కార వేదిక కు వచ్చిన ఫిర్యాదును మంగళవారం ప్రజా వైద్యాధికారి సౌదాగిరి రమేష్ నగరంలోని 36 వ డివిజన్ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యను అక్కడికక్కడే పరిష్కరించారు. డ్రైనేజీ వ్యవస్థ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఆ ప్రాంతాలలో స్వీపింగ్ తప్పనిసరి చేయాలని, గార్బింగ్ పాయింట్లలో ఎప్పటికప్పుడు చెత్త తీసేసి అక్కడ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆదేశించారు. ప్రజల నుండి ఇకపై ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ లు, సెక్రటరీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా నైపుణ్యం కోసం ధ్యానం., విద్యార్థులకు అవగాహన

వై. వి. యు.. పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ : అత్యున్నత పనితీరు కోసం మనసుకు శిక్షణ ఇవ్వడం ద్వారా మనుషుల జీవన, ఆలోచనా విధానాల్లో మార్పులు వస్తాయని కరీంనగర్ రాజయోగ ట్రైనింగ్ టీచర్ బి.కె. మణీషా దీది అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయ జెనెటిక్స్ అండ్ జీనోమిక్స్ విభాగం ఆధ్వర్యంలో, బ్రహ్మకుమారీస్ సంస్థ (ఓం శాంతి నగర్, కడప) సహకారంతో "మెడిటేషన్ ఫర్ అకడమిక్ ఎక్సలెన్స్ - ట్రైనింగ్ ది మైండ్ ఫర్ పీక్ పర్ఫార్మెన్స్" అనే అంశంపై సెమినార్ ను మంగళవారం విశ్వవిద్యాలయ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లోని అన్నమాచార్య సెనేట్ హాల్ నిర్వహించారు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాజ శేఖర్ బెల్లంకొండ ప్రారంభించారు. కరీంనగర్ రాజయోగ ట్రైనింగ్ టీచర్ బి.కే. మణీషా దీది మాట్లాడుతూ ధ్యానం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెంపొందించడం గురించి అవగాహన కల్పించారు. విద్యాపరమైన విలువలు ఎలా మెరుగుపరచుకోవచ్చో మణీషా దీది వివరించారు. ధ్యానం ద్వారా ఒత్తిడిని తగ్గించడం, జ్ఞాపకశక్తిని పెంపొందించడం, విద్యా రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించడం వంటి అంశాలపై సందేహ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి. పద్మ, ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, డా. టి. చంద్రశేఖర్, డా. ఎ. ముని కుమారి, డా. బి. రమేష్, డా. పి. ఉస్మాన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డా. ఎల్. దాక్షాయణి కన్వీనర్ గా వ్యవహరించారు. ..



# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సమష్టి కృషి చేయాలి

## ప్రభుత్వ డెంటల్ కాలేజ్, రిమ్స్-కడప నందు "పోలీస్ కళా-జాగృతి బృందం" నాటక ప్రదర్శన

కడప క్రైమ్ మేజర్ న్యూస్: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ తెలిపారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మంగళవారం డెంటల్ కాలేజ్, రిమ్స్-కడపలో పోలీస్ కళా-జాగృతి బృందం ఇన్‌చార్జ్ జి.నరసరామ్ సిబ్బంది తో 'ఓయువతా... మేలుకో" నాటక ప్రదర్శన ద్వారా దంత వైద్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రిమ్స్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ నేటిసమాజంలో యువత "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చి గొప్ప డాక్టర్లు అయి సమాజానికి సేవ చేయాలని హితవు పలికారు. మత్తుపదార్థాలు వాడిన, అమ్మిన, ఆశ్రయం కల్పించిన దానికి తగిన శిక్షలు గురించి తెలియజేశారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కి కాల్ చే తెలియజేయాలన్నారు. దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.జోష్న మాట్లాడుతూ మత్తుపదార్థాల వాడకంవల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరించారు. అలాగే నార్కోటిక్స్ ఏఎస్ఐ మల్లయ్య, ఈగల్ టీం అయూబ్




ఖాన్ మాట్లాడుతూ "యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు-జీవితం ముద్దు, మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం- భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేయించారు. పోలీసు కళా-జాగృతి బృందం ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో దాదాస్ అడిక్షన్ సెంటర్ టీమ్ రామ్మోహన్, రంగస్వామి, దంత వైద్యులు, సిబ్బంది మరియు దంత వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయ్ దివాన్ సందర్భంగా అమరవీరులను స్మరించుకున్న ఎస్వీడిసి ఎన్ఎస్ఎస్ బృందం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం మన భారత అమర జవాన్లను విజయ్ దివస్ సందర్భంగా కొవ్వొత్తులను వెలిగించి అమరవీరుల త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరి నారాయణ మాట్లాడుతూ 1971 వ సంవత్సరంలో డిసెంబర్ 16వ తేదీన పాక్ పై భారత్ యుద్ధం గెలిచిందని, ఆరోజు సుమారుగా సైనికులు అంతా లొంగిపోయి పాక్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ దేశంగా అవతరించిందని వివరించారు. ఆరోజు ఎంతో మంది యుద్ధ వీరులు వారి ప్రాణాలు విడిచి మన దేశం కోసం పోరాటం జరిగిందని తెలిపారు. కావున వారిని స్మరించుకోవడం మన యొక్క బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మన దేశ చరిత్రకు సంబంధించినటువంటి విషయాలను కూడా తెలియజేయడం వల్ల వారిలో దేశభక్తిని మరింత ఇనుమడింప చేయొచ్చని ఇటువంటి కార్యక్రమాలు కళాశాలలో ఎప్పటికీ నిర్వహిస్తూనే ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఇన్స్పెక్టర్ దావీదు ,సలీం మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం

### -మున్సిపల్ కమిషనర్ శేషఫణి



ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : స్థానిక పురపాలిక పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా ప్రత్యేక పారిశుధ్యం పనులు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ శేష పని తెలిపారు. మంగళవారం ఆయన వేంపల్లి రోడ్డులోని మురుగు కాలువల్లోని వ్యర్థాలను జెసిబి సాయంతో తొలగిస్తున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన పుర పాలిక పారిశుద్ధ్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రజలు కాలువల్లో ప్లాస్టిక్ చెత్త వేయకుండా మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని శానిటేషన్, ఎన్విరాన్మెంట్, సెక్రటరీలు పర్యవేక్షించారు.

## యువకుడు అదృశ్యం



ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : స్థానిక పురపాలిక వినాయక నగర్ కు చెందిన వేముల రాము (30) అనే యువకుడు గత ఐదు రోజులుగా కనిపించడం లేదు. ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలోని చికెన్ దుకాణాల వద్ద చిన్నపాటి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రాముకు మతిస్థిమితం సరిగ్గా ఉండదు. ఇతడు గత ఐదు రోజులుగా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇతడు ఆచూకీ తెలిసినవారు7702106336,8374876337 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని వారు వినతి చేస్తున్నారు.

## పెండింగ్‌లో ఉన్న 72 కౌశలం ఈకేవైసీ సత్వరమే పూర్తి చేయాలి

### ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి



కాశినాయన మేజర్‌న్యూస్ : కాశినాయన మండలంలో పెండింగ్లో ఉన్న 72 కౌశలం ఈకే వైసీని వెంటనే పూర్తి చేయాలని , మండల అభివృద్ధి అధికారి ఉపేంద్ర రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కేవైసీ కార్యక్రమాన్ని సోమవారం లోపల పూర్తి చేయాలని అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కూడా ఉండేటట్లు చూడాలి. మార్మూల గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ దీపాలు వెలగనిచోట సంబంధించిన విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసి కరెంటు కొరత లేకుండా చూసుకోవాలన్నారు. పశువుల షెడ్డులు వెంటనే పూర్తి చేయాలన్నారు.

## మే ఐ హెల్ప్ యు ఆధ్వర్యంలో వృద్ధురాలికి అంత్యక్రియలు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: అన్నవరం నందు డి.హుస్సేనమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కారాలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, కృప అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు ప్రసన్న కుమార్, సురేష్ పాల్, సాయి పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలి




కాశినాయన మేజర్‌న్యూస్ : కాశి నాయన మండలంలో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించి, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో. ఉపేంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఇటుకలపాడు, నర్సాపురం, గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లను, హాజరును సరిచూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తక్కువ సిబ్బంది ఉండడంతో పనులు చాలా వరకు కుంటుపడతాయని అందుకే అవసరమున్న చోట పక్కనున్న సచివాలయం నుండి డిప్యూటేషన్ వేసి ప్రజల అవసరాలను తీరుస్తామన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న 72 ఉంది ఈ కేవైసీ చేయించాలని తెలిపారు. ఈ కేవైసీ సంబంధించిన అధికారులు ఇంటి వద్దకు వెళ్లి ప్రజలకు తెలియపరచి సోమవారం లోపల పూర్తి చేయాలన్నారు. విధి నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో ఎవరి బాధ్యతను వారు నిర్వర్తించాలన్నారు. సచివాలయ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత ఏఈలు అందుబాటులో ఉండి పనులు పూర్తి చేయాలన్నారు.

## మహిళకు రక్తదానం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : పట్టణంలోని బద్దాయి పల్లెకు చెందిన పందిటి సువర్ణ అనే మహిళా రక్త హీనతతో బాద పడుతూ ప్రొద్దుటూరు పట్టణంలోని వీరగాయత్రి ఆసుపత్రి నందు చేర్పించగా అక్కడి డాక్టర్ సుమిత్ర ఆమె ఆపరేషన్ కొరకు బి పాజిటివ్ రక్తం అవసరమని తెలుపగా వారి బంధువులు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణను సంప్రదించగా ఆయన ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థలోని సభ్యుడు తమ్ముడు లక్ష్మీ నరసింహులు చేత రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా రక్తదాతకు రోగి బంధువులు అలాగే ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.


## గాంధీ పార్క్ అభివృద్ధికి ఎంపీజే వినతి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని గాంధీ పార్క్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) ప్రతినిధులు అసిస్టెంట్ కమిషనర్ డి. కొండయ్యకి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి. అయూబ్ ఖాన్ మాట్లాడుతూ, గాంధీ పార్క్‌కు చుట్టూ కంచె లేకపోవడం వల్ల కుక్కలు ఎక్కువగా లోపలికి వస్తున్నాయని, ఆకతాయి పిల్లలు అరుగులు, ఆట వస్తువులు ధ్వంసం చేస్తున్నారని తెలిపారు. అలాగే సిబ్బందిపై దాడుల ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పార్క్‌కు వెంటనే కంచె ఏర్పాటు చేయడంతో పాటు, సమగ్ర అభివృద్ధి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. పార్క్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా, పట్టణ కార్యదర్శి రఫిక్, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు ఎస్పీ ముక్తియార్, అబ్దుల్ గని, అల్లా ప్రకాష్, ఫరాన్ తదితరులు పాల్గొన్నారు.

## అందరు చదవాలి, అందరు ఎదగాలి

### - మండల విద్యాశాఖ అధికారి రమణయ్య



దువ్వూరు, మేజర్‌న్యూస్ : దువ్వూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలోని భవిత పాఠశాల యందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ రమణయ్య పాల్గొని దివ్యాంగుల విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే రాయితీలు వారి యొక్క హక్కులు, చట్టాల గురించి తెలియజేశారు. దివ్యాంగుల తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు భవిత పాఠశాలలో కల్పించే సౌకర్యాల గురించి తెలియజేశారు. జిల్లాస్థాయిలో దివ్యాంగుల ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టియు అధ్యక్షులు బాబు, ఉపాధ్యాయులు వీరాస్వామి, విజయ, ఎం ఐ ఎస్, ఖదీర్, శరత్, సి ఆర్ పి, రఘురాం, దివ్యాంగుల తల్లిదండ్రులు ఆయాలు పాల్గొన్నారు.

## బాలిక విద్య, యాంటీడ్రగ్స్ పై ప్రజలకు అవగాహన



వేంపల్లె మేజర్‌న్యూస్: బాలిక విద్య, యాంటీడ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. మంగళవారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. అలాగే ఎన్ఎస్ఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ డా. సుధాకర్ వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేసి, అనుభవాలు, జీవన విధానం, సామాజిక బాధ్యత, సేవాభావం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ ఏఓ డా.రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, అధికారులు రమేష్, అరుణ్, కోటేశ్వరి, రత్నకుమారి, కోనప్ప, సత్యనంద, అనిత, పవన్, తిరుపతిరెడ్డి, గోవర్ధన్, సుబ్బరాయుడు, జిలాని, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి విద్యార్థుల విరాళాల సేకరణ




మైదుకూరు మేజర్‌న్యూస్: మైదుకూరులో ఫ్లాగ్ డే సందర్భంగా విరాళాల సేకరణలో శ్రీ బాలశివ డిగ్రీ కళాశాల ఎన్ సి సి విద్యార్థులు కడప 30వ ఆంధ్ర బెటాలియన్ ఎన్ సి సి కమాండింగ్ అధికారి ఆదేశాల మేరకు మైదుకూరులోని వనిపెంట రోడ్ లో ఉన్న శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల ఎన్ సి సి సిటీవో భూమిరెడ్డి రవికళ్యాణ్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా కళాశాలలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఫ్లాగ్ డే సందర్భంగా ఎన్సిసి క్యాడెట్లు స్వచ్ఛంద విరాళాలు సేకరించడం జరిగింది. భారతదేశంలో ఫ్లాగ్ డే అంటే ప్రధానంగా సాయుధ దళాల పతాక దినోత్సవం దీనిని ప్రతి సంవత్సరం డిసెంబర్ 7వ తేదీ జరుపుకుంటారు. దేశ రక్షణలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్న సైనికుల సంక్షేమం ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ప్రాముఖ్యతను వివరిస్తూ, సైనికుల త్యాగానికి గుర్తుగా ఇస్తున్న ఈ విరాళం ఎంతో విలువైనదని, సేకరించిన విరాళాలను జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయానికి అందజేస్తామని తెలిపారు.

## సీ.సీ.ఎల్.ఏ ఆఫీస్ ఎదుట వీఆర్ఏల మహాధర్నా

### వీఆర్ఏ సమస్యలు పరిష్కరించకపోతే తాడోపేడో తేల్చుకుంటాం

### జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య



**కడప, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వీఆర్ఏల సమస్యలు పరిష్కరించకపోతే కూటమి ప్రభుత్వంతో తాడో-పేడో తేల్చుకుంటామని ఏపీ వీఆర్ఏ జేఏసీ స్టేట్ సెక్రటరీ కొమ్మది ఈశ్వరయ్య అన్నారు. మంగళవారం మంగళగిరిలోని సి.సి.ఎల్.ఏ ఆఫీసు ఎదుట జరిగిన గ్రామ రెవెన్యూ సహాయకుల మహాధర్నాలో కడప జిల్లాకు చెందిన ఏపీ వీఆర్ఏ జేఏసీ స్టేట్ సెక్రటరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయడంలో కోటమి అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏలకు నిబంధనలకు విరుద్ధంగా అటెండర్ వాచ్మెన్ డ్యూటీలు వేస్తున్నారని తక్షణమే డ్యూటీలను నిలుపుదల చేయాలని కోరారు. నామిని వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది వీఆర్ఏలు పాల్గొన్నారు. అనంతరం సిసిఎల్ఏ అధికారులు ధర్నా చేస్తున్న వీఆర్ఏల వద్దకు వచ్చి మీ సమస్యల పరిష్కారానికి తాము చొరవ చూపుతున్నామని త్వరలోనే మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రతి ప్రయాణం సురక్షితం - హెల్మెట్ ధరించండి

### హెల్మెంట్ ప్రాణరక్షణ -ప్రతి ప్రాణం విలువైనదే

### ఎస్పీ ఆదేశాలతో - ద్విచక్ర వాహనదారులకు అవగాహన

### ఎస్సై శివ నాగిరెడ్డి





**వల్లూరు, మేజర్‌న్యూస్:** హెల్మెంట్ రూల్ మాత్రమే కాదు ప్రాణ రక్షణ కూడా అని వల్లూరు ఎస్సై శివనాగిరెడ్డి అన్నారు, డీజీపీ ఉత్తర్వుల మేరకు, కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో వల్లూరు మండలంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరింపుపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని వల్లూరు పోలీస్ సిబ్బందితో కలిసి మంగళవారం నిర్వహించిన ఎస్సై శివ నాగిరెడ్డి, వల్లూరు మండల పరిధిలోని ప్రధాన రహదారులు, గ్రామ కేంద్రాలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో తిరుగుతూ ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని ఎస్సై శివ నాగిరెడ్డి స్వయంగా వివరించారు, బైక్ నడిపే వారు మాత్రమే కాకుండా వెనుక కూర్చున్న వారు కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని అది ప్రతి ఒక్కరికి ఉపయోగమన్నారు, ఈ సందర్భంగా ఎస్సై శివ నాగిరెడ్డి మాట్లాడుతూ హెల్మెట్ అనేది కేవలం ట్రాఫిక్ రూల్ మాత్రమే కాదు, ఇది మన ప్రాణాలకు రక్షణ అని ఒక్క క్షణం నిర్లక్ష్యం వల్ల ఒక కుటుంబం మొత్తం జీవితాంతం బాధ పడాల్సిన పరిస్థితి రావొచ్చు అని అన్నారు, ప్రస్తుతం చలి వాతావరణం తీవ్రంగా ఉండటంతో పాటు రోడ్లపై ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ తరుణంలో హెల్మెట్ తలకు రక్షణగా నిలుస్తుందన్నారు, ప్రమాదం జరిగితే తలకు తీవ్ర గాయాలు కాకుండా ప్రాణాలను కాపాడే ప్రధాన సాధనం హెల్మెట్ మాత్రమేనని తెలిపారు, ప్రతి ఒక్కరికీ ఒక కుటుంబం ఉంటుంది, మనం బయటకు వచ్చామంటే మన కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తూ ఉంటారు, ఒకవేళ ప్రమాదం జరిగితే ఆ కుటుంబ పరిస్థితి ఎలా ఉంటుందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు, పోలీసులు చెబుతున్న సూచనలు ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదని, పూర్తిగా ప్రజల భద్రత కోసమేనని చెప్పారు, హెల్మెట్ ధరించకపోతే జరిమానాల కంటే ముందుగా ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు, హెల్మెట్ ధరించకపోతే తలకు తీవ్రమైన గాయాలు, శాశ్వత వైకల్యం లేదా ప్రాణ నష్టం సంభవిస్తుందని, అదే హెల్మెట్ ధరిస్తే ప్రమాద తీవ్రత తగ్గి ప్రాణాలు కాపాడబడతాయని వివరించారు, హెల్మెట్ వాడకం వల్ల కుటుంబ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించలని కోరారు.

## ఖాజీపేటలో బాలల లైంగిక దాడుల నివారణపై శిక్షణా కార్యక్రమం



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** బాలలపై లైంగిక దాడుల నివారణపై ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి (ఇన్‌చార్జి) వెంకటరమణ, ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఇళయ రాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శిక్షణలో న్యాయ వైద్య పరీక్షలు, వైద్య ,న్యాయ నివేదికలు, చట్టపరమైన విధానాలు, బాధిత పిల్లలకు మానసిక సహాయం అంశాలపై అవగాహన కల్పించారు. మనోవైద్య నిపుణురాలు కె. శిల్పా, సామాజిక సేవకుడు పి. భాస్కర్ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు బనాగభూషణం, పెంచలిరెడ్డి, ఆశ కార్యకర్తల సమన్వయ అధికారి అరుణ కుమారి, ఆరోగ్య పర్యవేక్షకురాలు కృష్ణప్రియ, పర్యవేక్షకుడు శోభన్ బాబు, గ్రామస్థాయి ఆరోగ్య సిబ్బంది, కమ్యూనిటీ ఆరోగ్య అధికారులు, ఆశా కార్యకర్తలు, విద్య, పోలీస్ శాఖల ప్రతినిధులు, సామాజిక సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో కీలక విజయం

### డైరెక్టర్ అభినందన



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు జాతీయస్థాయిలో కీలక విజయాన్ని సాధించారు. పిఎస్సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో బ్రైనో విజన్ సంస్థ సహకారంతో నిర్వహించిన మైండ్ స్ప్రింట్ 2కే25 హ్యాకథాన్ లో పాల్గొని విశేష ప్రశంసలు పొందారు. దేశ వ్యాప్తంగా వివిధ ప్రముఖ విద్యా సంస్థల నుంచి వచ్చిన విధ్యార్థులని ఒకే వేదికపై తీసుకొచ్చి సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డెవ్‌ఒప్స్, వెబ్ యాప్ డెవలప్‌మెంట్ తదితర అత్యాధునిక సాంకేతిక రంగాల్లో వాస్తవ ప్రపంచ సమస్యలకు వినూత్న పరిష్కారాలు రూపొందించే విధంగా నిర్వహించారు. ఈ విజయం పట్ల ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, అకాడమిక్ డీన్ రమేష్ లు విధ్యార్థులను అభినందించారు. అలాగే సాంకేతిక నైపుణ్యాలు, టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలు, పరిశ్రమల అవసరాలకు అనుకూలమైన ఆచరణాత్మక జ్ఞానం పెంపుదలకు ఇలాంటివి దోహద పడుతాయన్నారు.

## సనాతన ధర్మం వైపు నడవాలి

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడుతూ సంస్కృతి సంప్రదాయాలను పిల్లలకు నేర్పించాల్సిన బాధ్యత ఉందన్నారు దైవభక్తితో భజన కార్యక్రమాలు ఆధ్యాత్మిక చింతన ఉన్నప్పుడు మనిషి సక్రమ మార్గంలో నడుస్తారన్నారు ఆర్ఎస్ఎస్ వంద ఏళ్ళు పూర్తిచేసుకుని ఇలాంటి హిందూ సమ్మేళనాలను నిర్వహించడం హిందువులందరినీ ఏకతాటిపై నడిపించడమేనన్నారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి సహదేవ రెడ్డి మాట్లాడుతూ పురాణాల ఇతిహాసాలు భారత దేశ సంస్కృతికి అద్దం పడతాయన్నారు సమాజ శ్రేయస్ కోసం హిందువులంతా ఐకమత్యంగా ముందుకు నడవాలి అన్నారు రాజుపాళెం ఉప మండల నిర్వాకులు చంద్ర ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది.

## మురారి చింతల గ్రామంలో బెల్ట్ షాపులపై దాడి

### ఎస్.ఐ. డి జగదీశ్వర్ రెడ్డి



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఎస్ ఐ. జగదీశ్వర్ రెడ్డి మరియు వారి సిబ్బంది కలసి మురారి చింతల గ్రామంలో అనుమానస్పదంగా తనిఖీ చేయగా 23 మద్యం సీసాలు పట్టుకున్నట్టు ఎస్ ఐ. జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. అలాగే ఆయన మాట్లాడుతూ లింగాల మండల వ్యాప్తంగా ఏ గ్రామంలో అయినా బెల్ట్ షాపులు నిర్వహించిన, మద్యం బాటిల్ అమ్మిన, పేకాటలాడిన, మద్యం తాగి గొడవలు పడిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగిన, కోడి పందాలు ఆడిన, అటువంటి వారిపై ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకొని రిమాండ్కు పంపుతామని ఆయన హెచ్చరించారు.

## చింతకుంటలో నాకాబంది



**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** ముద్దనూరు మండలంలోని ఫ్యాక్షన్ గ్రామాల్లో ఒకటైన చింతకుంట గ్రామంలో నాకాబంది కార్యక్రమాన్ని చేపట్టినట్టు సిఐ దస్తగిరి తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ముద్దనూరు పోలీస్ సిబ్బందితో కలిసి ఇక్కడ నాకా బందిని చేపట్టినట్లు వివరించారు.

## రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోండి

### పోస్ట్ మాస్టర్ తిరుపతి

**పోరుమామిళ్ల,మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంత ప్రజల కోసం పోస్టల్ శాఖ గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ అనే కొత్త స్కీమును తీసుకొచ్చిందని దానిని ప్రజల్లోకి తీసుకువెళ్లడం కోసం మంగళవారం పోరుమామిళ్ల పట్టణంలో పోస్టల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్ట్ మాస్టర్ తిరుపతి మాట్లాడుతూ భారతీయ తపాలా శాఖ గ్రామీణ ప్రాంత ప్రజల కొరకు కొత్తగా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ అనే కొత్త స్కీమును ప్రారంభించిందన్నారు. ఎలాంటి విద్యార్హత, సర్టిఫికెట్లు గాని లేకపోయినను, అలాగే ప్రభుత్వ ఉద్యోగి కాకపోయిన ఈ ఇన్సూరెన్స్ తీసుకోవచ్చు అన్నారు. 19 నుండి 55 సంవత్సరాల వరకు ఈ పాలసీ చేసుకోవచ్చు అన్నారు. ఈ పాలసీలో మూడు లాభాలు ఉన్నాయని, అందులో జీవిత బీమా, పొదుపు, తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం వస్తుందన్నారు. ఆర్ పి ఎల్ ఐ పాలసీ ప్రీమియం మూడు నెలలకు ఒకసారి గాని, ఆరు నెలలకు ఒకసారి గానీ, సంవత్సరానికి ఒకసారి గాని గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ సిద్దయ్య, రిటైర్డ్ పోస్ట్మాస్టర్ పుల్లయ్య, పిటీఎం లు గుర్రప్ప, ప్రసాద్, కావ్య, సుభాషిని, జిడిఎస్ సిబ్బంది, మరియు పోస్టల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## కడప రెవెన్యూ డివిజన్లోనే ఆ మండలాలను కొనసాగించాలి

### టిడిపి శ్రీనివాసరెడ్డి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లాకు వినతి



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** కడప రెవిన్యూ డివిజన్లోనే సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను కొనసాగించాలని, ఆయా మండలాల ప్రజలు అందించిన వినతి పత్రాన్ని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మంగళవారం మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాసరావును కలిసి అందించారు. ఈ సందర్భంగా సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలు భౌగోళికంగా కడప నగరానికి అత్యంత సమీపంలో ఉండడంతో పాటు, ప్రజల దైనందిన పరిపాలన అవసరాన్ని కడప కేంద్రంలోని కొనసాగుతున్నాయని, ఆ మండలాలను డివిజన్ పరిధిలోకి మార్చడం వల్ల ప్రజలకు అనవసరమైన ఇబ్బందులు ఎదురవుతాయని, పరిపాలన దూరం పెరిగి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అల్లా శ్రీనివాసరావుకు సవివరంగా వివరంగా వివరించారు. కడప రెవెన్యూ డివిజన్లోనే ఆ మండలాలను కొనసాగించేలా ప్రభుత్వము నుండి వచ్చే విధంగా పార్టీ స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పార్టీ నాయకత్వాన్ని ఆయన మరీ, మరీ కోరారు ఈ కార్యక్రమంలో ఆ మండలాల ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల ప్రజలు పాల్గొన్నారు.

## భగవద్గీత ను ప్రతి హిందువు పారాయణం చేయాలి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: భగవద్గీత ను ప్రతి హిందువు పారాయణం చేయాలని రత్నమ్మ తెలిపారు. స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నుండి గీతా పారాయణం ప్రారంభమైంది. ఈనెల 29వ తేది వరకు ప్రతిరోజు సాయంకాలం జరిగే శ్రీ మద్భాగవత్ గీత ప్రవచనంలో భాగంగా మొదటిరోజు ప్రవచన కార్యక్రమంలో రత్నమ్మ ప్రవచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, అన్నమయ్య కళా పీఠం రమణయ్య, నాగశయనం, పురోహితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మైదుకూరులో రబీ పొలం పిలుస్తుంది



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు మండలం నంద్యాలంపేట పరిధి లోని తువ్వ పల్లి మరియు కట్టకిందపల్లె గ్రామాలలో రబీ పొలం పిలుస్తోంది కార్యక్రమం మైదుకూరు మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామాలలో సాగు చేసిన మొక్కజొన్న , సోద్ద మరియు టమోటా పంటల సాగు మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది
అలాగే రబీ సీజన్ కి సంబంధించిన పంటల బీమా మరియు పంట నమోదు గురించి రైతులకు వివరించడం జరిగింది. ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల గురించి చెప్పడం జరిగింది. రైతులు వ్యవసాయ అధికారి గారితో మాట్లాడుతూ వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ కింద కావాలని అడగడం జరిగింది. ఈ కార్యక్రమములో మైదుకూరు మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి గారు,సెరికల్చర్ అధికారి గుర్రప్ప, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కర్ర సాము" పోటీలలో సిల్వర్, బ్రాంచ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన పెండ్లిమర్రి జూనియర్ కళాశాల విద్యార్థులు ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జరిగిన 69 వ రాష్ట్రస్థాయి కర్ర సాము పోటీలలో అండర్ 19 విభాగములో జాతీయ స్థాయికి సుమలత, గంగిరెడ్డి ఎంపిక కావటం విశేషం.. రూప శ్రీ, శశికళ, శ్రీజ రాష్ట్రస్థాయిలో పాల్గొని సిల్వర్ మెడల్, బ్రాంచ్ మెడల్ సాధించారు.. అలాగే సుమలత, గంగిరెడ్డి జనవరి 21 నుండి ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్నారు ఈ సందర్భంగా విద్యార్థులను మాస్టర్ జయచంద్ర, ప్రిన్సిపల్ ఇందిర, కళాశాల అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు చక్కటి చదువులు అందిస్తాం



కాశినాయన మేజర్‌న్యూస్ : మండలంలో మారుమూల ప్రాంతమైన వరి కుంట్ల గ్రామంలో విద్యార్థినీ విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో చక్కటి చదువులు అందిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే .మోహన్ బాబు అన్నారు. మంగళవారం పాఠశాల అభివృద్ధిపై ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 138 మంది బాల బాలికలు ఉన్నారని, మొదట అపర ప్రైమరీ స్కూల్ గా ఉన్న ఈ పాఠశాల ప్రస్తుతం హై స్కూల్ గా మారిందని అన్నారు. విద్యార్థులకు చక్కటి ఆటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటుచేసి విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీస్తున్నామన్నారు. ఈ పాఠశాలలో ఎస్జీటీ పోస్టులు రెండు అవసరము అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారమును అందిస్తున్నామన్నారు. ఇలాంటి వాతావరణంలో తల్లిదండ్రులు తమ బిడ్డలను చదివించి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని వారు అన్నారు .

## ప్రాణ నష్ట నివారణకు హెల్మెట్ తప్పనిసరి

### - ప్రజల్లో విస్తృత స్థాయి అవగాహన




వేంపల్లె మేజర్‌న్యూస్: రోడ్డు భద్రత విషయంలో ప్రాణ నష్ట నివారణకు హెల్మెట్ తప్పనిసరి అని వేంపల్లె సీఐ టి.నరసింహులు వెల్లడించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు బైక్ ర్యాలీ చేపట్టి, ప్రజల్లో విస్తృత స్థాయి అవగాహన కల్పించారు. వాహనదారులు ఇంటి బయటకు వచ్చే సందర్భాల్లో సంబంధిత పత్రాలతో పాటు హెల్మెట్ తప్పనిసరి కలిగి ఉండాలన్నారు. వాహనదారునికీ హెల్మెట్ అనేది ప్రాణ రక్షక సాధనం అన్నారు. రోడ్డు బద్రత నియమాలు పాటించి, ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రంగరావు, తిరుపాల్ నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలి



పులివెందుల మేజర్ న్యూస్: ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలని ఎంపీడీవో కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ సిబ్బంది వీఆర్వోలు సర్వేయర్లు, పంచాయతీ సెక్రటరీలతో ఆయన సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోని వ్యక్తులు ఆధారు ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు వారి అడ్రస్సులు పరిశీలించి 40 రకాల ప్రశ్నల కు సమాధానాలు స్వీకరించాలన్నారు. సర్వేను గ్రామస్థాయి నుంచి ప్రతి ఇంటికి వెళ్లి సర్వేలు ప్రారంభించాలన్నారు. ఈ సర్వే చేయడం వల్ల అర్హులైన వారికి పథకాలు అందుతాయి అన్నారు సర్వే చేసేటప్పుడు ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గంగయ్యతదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు






**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని స్థానిక చైతన్య డిగ్రీ కళాశాల మంగళవారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా కళాశాలకు వచ్చే విద్యార్థులు అధ్యాపకులు చెప్పే విద్యా బోధనలు సక్రమంగా వినాలన్నారు తమ ఉజ్వల భవిష్యత్తుకు ఇప్పటినుంచే పునాది వేసుకోవాలన్నారు అనంతరం కళాశాల డైరెక్టర్ వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులు కళాశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు మంచిగా చదివి తల్లిదండ్రులకు కళాశాల తో పాటు దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు ప్రతి ఏడాది కళాశాలలో ఎంపిక చేసిన అనుభవజ్ఞులైన అయిన అధ్యాపకులచే విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నీరజ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు